14.10.1994 శుక్రవారం, 10 పేజీలు, సంపుటి: 66. సంచిక: 40. విడిప్రతి : రు. 2.00లు

Phone : 27354 Regd. No. HNL. 18

# జమీన్‌రైతు

నిర్మల వక్క పొడి

చేతితో తాకకుండా పూర్తిగా యంత్రాల సహాయంతో తయారౌతున్న నిర్మల వక్కపొడి

15 పైసల పొట్లాలు రుచి చూడండి.

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# టిక్కెట్లకుస్తీలో గెలుపెవరిదో?

కాంగ్రెస్‌లో పరామాములుగా టిక్కెట్ల వేట ప్రారంభమైంది. ఎన్నికల కమిటీ సభ్యుల నియామకం ద్వారా ఈ రన్నింగ్ రేస్‌కు పచ్చజెండా చూపారు ప్రధాని శ్రీపివి. రాష్ట్ర వ్యవహారాల పట్ల పివి అవగాహనకు, రానున్న ఎన్నికలలో ఆయన వ్యవహార శైలికి అద్దం పట్టింది కమిటీ. ముఖ్యమంత్రి విజయభాస్కరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి, ముఖ్యమంత్రి కావాలని ఎప్పుడూ ఆరాటపడే డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, బ్రాహ్మణుల ప్రతినిధి ద్రోణంరాజు సత్యనారాయణ, బిసి నాయకుడు శ్రీ వి.హనుమంతరావు, సీనియర్‌కాంగ్రెస్ వాది చొక్కారావు వంటి హేమాహేమీలంతా కమిటీలో స్థానం సంపాదించుకున్నారు. మైనారిటీలకు మాజీ పిసిసి అధ్యక్షుడు కమాలుద్దీన్ ప్రాతినిధ్యం వహిస్తారు.

ఎన్నికల కమిటీ నియామకం పట్ల ఒక్క ముఖ్యమంత్రి తప్ప తక్కిన వారందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్గం మరీ ఆనందపడి పోతూంది. కమిటీలో తనను అభిమానించేవారే ఎక్కువగా వున్నారు కాబట్టి, తనమాటే చెల్లుబాటౌతుందని ఆయన అంచనా. అయితే పివి అంత సులభంగా ఒక వర్గాన్ని నెత్తినెక్కించుకుంటాడని భావించ లేము. టిక్కెట్ల పంపకం వ్యవహారంలో ఏ వర్గానికీ ఆయన పెద్ద పీట వేయరు; అట్లని నిరాశపరచే ప్రయత్నం చేయరని పరిశీలకుల వూహ. రానున్న ఎన్నికలు ఆయనకు చాలా కీలకమైనవి. ఉత్తరాదిలో ఓటమి పరాభవం ఎదురైనా తన పదవికి ముప్పురాకుండా కాపాడుకుంటూ రాగలిగాడు కాని, స్వంత రాష్ట్రంలో ఫలితం తారుమారైతే దాని దుష్ప్రభావం తన పదవిపై పడితీరుతుందని ఆయనకు తెలుసు. అందువల్ల ఏ వర్గాన్ని సంతృప్తి పరచడం కోసమూ ఆయన రిస్క్ తీసుకోరు. ఈ నిజం తెలుసు కాబట్టే, ముఖ్యమంత్రి శ్రీ కోట్లవిజయభాస్కరరెడ్డి, కమిటీలో తనకు సరైన ప్రాతినిధ్యం కల్పించక పోయినప్పటికీ ధైర్యంగా వుండిపోతున్నారు.

టిక్కెట్ల పంపకంలో ప్రధానంగా జిల్లా నాయకులకు ప్రాధాన్యం ఇచ్చే ఆలోచన వుందని వినికిడి. ఒక్కొక్క నాయకుడికి ఒక్కొక్క జిల్లాలో అధిక సీట్లు కేటాయించి, ఆయా జిల్లాలలోని ఇతర వర్గాలను సంతృప్తి పరచి, మెజారిటీ సీట్లు తీసుకొనే నాయకుడి భుజాలపైనే మొత్తం జిల్లా ఎన్నికల భారం మోపడం పివి వ్యూహంగా చెప్తున్నారు. రాష్ట్ర నాయకులనూ వారి వారి

కొరవ 10 పేజీలో

# కాంగ్రెస్‌గుండెబేజారు!

## ప్రజాగర్జనతో దిక్కులుపిక్కటిల్లాయి

తెలుగుదేశం ప్రజాగర్జన ఘనవిజయంతో ఘనఘోషంతరాలు దద్దరిల్లేటట్లు మార్మోగింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నోళ్ళు ఆశ్చర్యంతో అట్నే తెరుచుకొని వుండి పోయేంతగా దిగ్విజయమైంది.

కడప, విజయవాడలలో ప్రధాని శ్రీ పివి నరసింహ రావు బహిరంగ సభలకు జనం తండోప తండాలుగా తరలి రావడం; అంతకు క్రితం ఏలూరు సదస్సు విజయవంతం కావడంతో జనం కాంగ్రెస్ వైపే మొగ్గు చూపి వున్నారని, వారికే అధికారం కట్ట బెట్టనున్నారని జరుగుతుండిన ప్రచారాన్ని త్రిప్పి కొట్టడానికి ఎన్టీరామారావు హైదరాబాదు సభ తలపెట్టారు. చాలా విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. అయితే ఆ సభకు హాజరైన జన సంఖ్యను మాత్రం వారూ

కొరవ 10 పేజీలో

శుభారంభం

సింహపురి స్కానింగ్ సెంటర్

మూడుచోళ్ల గేటు ప్రక్కన, పొగతోట, నెల్లూరు. ఫోన్: 29824



అక్టోబరు 14 తేది సాయంత్రం 5 గంటలకు శుభప్రారంభం.

నెల్లూరులో ప్రప్రథమంగా లేడీ రేడియాలజిస్ట్

డా. శ్రీమతి పి.చంద్రసేన, M.B.B.S., D.M.R.D.

గారిచే ప్రారంభింప బడుతున్న స్కానింగ్ సెంటర్

హైదరాబాద్ మెడినోవా లో సుదీర్ఘ శిక్షణ పొంది, ఏడాది పాటు నెల్లూరు మెడినోవాలో సింహపురి ప్రజలకు తన సేవలనందించి నేడు తను స్వంతంగా స్కానింగ్ సెంటర్ ప్రారంభిస్తున్న శుభసందర్భంగా మా శుభాకాంక్షలు.

| | | |
|---|---|---|
| Pydi Ramanaiah<br>Pydi Sujatha | Pydi Sreenivas<br>Swarna | Pydi Vasantha Sena<br>D. Krishna Kumar |
| Sri K.V. Ratnam<br>Ratnam Coaching Centre | Dr. M. Vijayalaxmi, MDDGO<br>Dr. M. Adisesha Reddy, M.D.<br>Gudur | Dr. S. Andal, MD, DGO<br>Dr. Bhaskar, M.D., Anes |
| Dr. A. Thulasi<br>M.D., D.G.O. | Dr. P. Vijayalaxmi<br>M.B.B.S., D.G.O. | Dr. P. Munemma, MBBS, DGO<br>Dr. Sudhakar, MBBS, DA |
| Dr. I. Padmapriya, MD, DGO<br>Dr. Manohar Reddy, MBBS, DA | Dr. N.C. Obul Reddy, M.S.<br>Dr. Satyapriya, MBBS, DGO | Dr. N.R. Saikumar,<br>Physician<br>Dr. Usha, MBBS |
| Dr. K. Bharathi, MD, DGO<br>Dr. K. Mallikarjuna Rao, MBBS, DTCD | Dr. Y. Suguna<br>Prasanthi Clinic | Dr. Y. Manoj Kumar Reddy<br>Physician<br>Dr. Sreedhar Reddy, MBBS, DA |
| Dr. N.V. Sulochana, MBBS, DGO<br>Dr. Z. Siva Prasad, MBBS, DCH | Dr. Sreedhar Reddy, MBBS, DO<br>Dr. P. Jayaprada, M.D.,<br>Vasmi Nursing Home | A. Muni Sekhar<br>D.E.T. Vizag |
| P. Kodanda Ramaiah<br>K.R. Printers, NLR | | Rai Ramanaiah<br>Hymavathi, Buchi |

